విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 29, నవంబరు 2024 | 8 పేజీలు

ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిరావు పూలే: జేసీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మహాత్మా జ్యోతిరావు పూలే అందరిక ఆదర్శ ప్రాయుడు అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని జేసీ అదితి సింగ్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జరిగిన మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి సభా కార్యక్రమానికి జేసీ అదితి సింగ్ హాజరై.. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ ఆదితి సింగ్ మాట్లాడుతూ.. సామాన్య జీవితంతో అసాధారణంగా కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలను.. దోపిడీ వ్యవస్థ, అంటరాని తనం నుండి విముక్తి చేయడానికి నిరంతరం కృషిచేసిన మహెూన్నత వ్యక్తి పూలే అన్నారు. సామాజిక పరిణామ మార్పులకు, సంఘ సంస్కరణలకు.. తండ్రి లాంటి వారు పూలే అని పేర్కొన్నారు. కుల వ్యవస్థను రూపు మాపాలంటే.. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నతంగా అభివృద్ధి చెందినపుడే సాధ్యమవుతుంద న్నారు. వీటన్నింటినీ

-2లో

గొప్ప కథారచయిత కేతు విశ్వనాథరెడ్డి

కేంద్ర సాహిత్య అకాడమీ సభలో ఆచార్య పి.పద్మ

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : అభ్యుదయ రచయితగా రైతులు పేదలు పీడితుల పక్షాన నిలిచిన గొప్ప కథారచయిత కేతు విశ్వనాథరెడ్డి అని కుల సచివులు ఆచార్య పి.పద్మ అన్నారు. వైవీయూ కేంద్ర సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ఆర్ట్స్ బిల్డింగ్ లోని కవయిత్రి మొల్ల సమావేశ మందిరంలో ప్రసిద్ధ తెలుగు రచయిత కేతు విశ్వనాథ రెడ్డి జీవితం, రచనలపై 'నా దృష్టిలో..' పేరుతో సాహిత్య కార్యక్రమం గురువారం నిర్వహించారు. సాహిత్య అకాడమీ సభ్యులు వైవీయూ తెలుగుశాఖ ఆచార్యులు ఎం.ఎం.వినోదిని అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య పద్మ మాట్లాడుతూ సాహిత్య అకాడమీ దేశంలోని 24భాషల అభివృద్ధికి కృషిచేస్తోందన్నారు. దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతోందని గుర్తు చేశారు. పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ రైతుల దుర్భర జీవితం వారి ఆకలి బాధలు కేతు విశ్వనాథరెడ్డి రచనల్లో కనిపిస్తాయన్నారు. ఆయన కథల్లో స్థానికత ఉట్టిపడుతుం దన్నారు'. 'కట్టు కథలు కాదు పుట్టు కథలు' రాస్తారని కేతు విశ్వనాథరెడ్డి గురించి కాశీపట్నం

-3లో

ముప్పైనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

-నూరు శాతం పంపిణీ చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో ఈనెల 30న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను నూరు శాతం పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికా రులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సబ్ కలెక్టర్లు, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, హౌసింగ్, ఇంజనీరింగ్ సిబ్బంది, ఎంఈఓలు, ఎంఏఓ, ఈఈలు, డిఇలు, ఏఈ లు, సచివాలయ సిబ్బంది తదితరులతో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలు, రెవిన్యూ సర్వీసులు, పల్లె పండుగ పనులు, విద్యార్థులకు అపార్ ఐడీల మంజూరు, బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్, సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు, ప్రజా పంపిణీ వ్యవస్థ, పశుగణన, పంటల ఈ క్రాప్, సీసీ కార్డు ల జారీ తదితర అంశాలపై సమీక్ష సమా వేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెల్లవారుజామున ఆరు గంటలకే పింఛన్ పంపిణీ జరిగే విధంగా చూడాలన్నారు. అలాగే సీఈఓ కార్యాలయం నుంచి అందిన ఫిర్యాదులపై ఎమ్మార్వోలు క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారులతో తప్పనిసరిగా మాట్లాడి నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పిజిఆర్ఎస్ దరఖాస్తులను కూడా నిర్ణీత కాల పరిమితి లోగా నాణ్యతతో వేగంగా పరిష్కరించాలన్నారు. ఎమ్మార్వోలు ఆధార్ మంజూరు కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. రెవిన్యూ సర్వీసులను ముమ్మ రం చేయాలన్నారు. పల్లె పండుగ కార్యక్ర మంలో భాగంగా పంచాయతీరాజ్ ఇంజనీరిం గ్ శాఖ వారికి కేటాయించిన రహదారుల పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ అంశంలో వీరబల్లి, నందలూరు, కోడూరు, చిట్వేల్ మండలాలు ప్రగతిలో

-5లో

గోశాలలో అడుగుపెట్టడం సంతోషంగా ఉంది

కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గోశాలలో అడుగుపెడుతూనే సంతోషంగా ఉందని గోవులకు కావలసిన సంరక్షణ చూస్తుంటే మనసు ఆనందంగా ఉందని మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి అన్నారు. గురువారం బుగ్గ అగ్రహారం వద్ద బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం వద్ద కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోషాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులకు కావలసిన అన్ని సౌకర్యాలతో గోశాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గోవులకు కావలసిన ఆహారాన్ని అందించేందుకు సంరక్షకులు 12 మంది సిబ్బందితో పని చేస్తున్నారని తెలిపారు. గోవులకు అనారోగ్యంగా ఉన్నట్లయితే ఇద్దరు వెటర్నరీ అసిస్టెంట్లు కూడా అందుబాటులో ఉన్నారని తెలిపారు. గోవులు రోడ్లమీద తిరిగితే ప్రమాదాలకు గురవుతాయి అలా గోవుల ప్రమాదాలకు

-4లో

సమస్యల సుడిగుండంలో పులివెందుల

కౌన్సిల్ సమావేశంలో ధ్వజమెత్తిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపాలిటీ సమస్యల సుడిగుండంలో చిక్కుకుందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి కౌన్సిల్ సమావేశంలో ధ్వజమెత్తారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం కమిషనరు రాముడు ఏర్పాటు చేసిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి కూటమి ప్రభుత్వం తరుపున తొలిసారిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో వీధిదీపాలు సరిగా వెలగడం లేదని కోట్లు ఖర్చుపెట్టి వీధిదీపాల కోసం పనులు చేశారని అయితే గత నాలుగు నెలల నుంచి వీధి దీపాలు వెలగడం లేదని వీటికి ఎంత ఖర్చు చేశారు ఎంత ఖర్చు చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. కొంతమంది బిల్ కలెక్టర్లు ఇళ్ల వద్దకే వచ్చి మున్సిపాలిటీ సంబంధించి ఇంటి పన్నులు రాబట్టుకున్నారని అయితే వారుడూప్లికేట్ బిల్లులు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారన్నారు. దానికి తానే బాధ్యత బాధ్యుడని మా ఇంటి వద్దకు వచ్చిన బిల్ కలెక్టర్ ఇంటి పన్ను తీసుకొని తమకు డూప్లికేట్ బిల్లు ఇచ్చారని ప్రజా ప్రతినిధి అయిన నాకే ఇలా మోసం జరిగి ఉంటే ఈ బిల్లు కలెక్టర్లు ప్రజలకు ఎంత మోసం చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సూచించారు. పులివెందుల పట్టణంలో ఎన్నో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశలో పులివెందుల పాలకవర్గంగానీ అధికారులు గానీ పూనుకోవడం లేదన్నారు. అలాగే పులివెందుల నీటి సమస్య కూడా ఉందని ఎందుకు నీటి సమస్య తలెత్తిందని కమిషరను ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ట్రీట్ కో ఇండ్ల

-3లో

విధి వంచితులకు భరోసా

- వితంతువులకు 15 రోజుల్లోనే పింఛన్

- భర్త మరణిస్తే...మరుసటి నెలకే లబ్ధి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : భర్తను కోల్పోయిన విధి వంచితులకు భరోసా కల్పించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏ కారణంతోనైనా కుటుంబ యజమాని చనిపోతే మరుసటి నెలలోనే అతడి భార్యకు వితంతు పింఛన్ మంజూరు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ నెల నుంచే ఇది అమలులోకి రానుంది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఇంటి యజమాని మరణించిన వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేసేవారు. 2019లో వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్త పింఛన్ల మంజూరుపై కొన్ని రోజులు హడావుడి చేసినా తరువాత అటకెక్కించింది. చివరకు ఆరు నెలలకు ఒకసారి జారీ చేయడం ప్రారంభించింది.

దరఖాస్తు చేస్తే చాలు: గతంలో వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకొని సచివాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా మంజూరు కాక ఎంతో మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిని గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వం యజమానిని కోల్పోయిన కుటుంబానికి భరోసా కల్పించాలనే యోచనతో కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చింది. కుటుంబ యజమాని చనిపోతే తదుపరి వచ్చే 15వ తేదీలోపు మరణ ధృవీకరణ పత్రంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేస్తే చాలు ఇలాంటి వారికి మరుసటి నెలలోనే పింఛన్ మంజూరు చేస్తామని

-4లో

ఘనంగా పూలే వర్ధంతి

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతి రావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఎన్. డీ. విజయజ్యోతి ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ప్రారంభంలో ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్యోతిరావు పూలేను గొప్ప సామాజిక సంస్కర్తగా కొనియాడారు. ఆయన కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి, బడుగు, బలహీన వర్గాలకు హక్కులు కల్పించారని, మహిళ లకు విద్యా అవకాశాలు అందించారని చెప్పారు. సమాజంలోని దిగువ తరగతులు సరైన విద్యను పొందినప్పుడే ఈ అంశాలు సాధ్యమవుతాయి. నిజమైన విద్య సాధికారతను ఇస్తుంది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, చిన్న కుళ్లాయప్ప, సయ్యద్ సలావుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, మామిళ్ల బాబు, గౌస్ పీర్, పి.డి. సంజయ్ కాంత, హరి ప్రసాద్, గఫార్, చందు, చక్రి, శ్రీకాంత్, ప్రదీప్ పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదులో అగ్రస్థానానికి చేరువలో రైల్వేకోడూరు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలోకి తీసుకురావడానికి అన్నమయ్య జిల్లా డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో సభ్యత్వాలు సుమారు 50 వేలు దాటాయి, ఇంకా సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా కొనసాగుతోంది.తెలుగు తమ్ముళ్ల ఆత్మగౌరవాన్ని కనీ విని ఎరుగని రీతిలో పార్టీ సభ్యత్వ నమోదు మహోత్సవంలో ఆసాధ్యాన్ని సుసా ధ్యం చేస్తున్న ముక్కా రూపానందరెడ్డి, కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేస్తూ ముందుకు దూసుకు పోతున్నారు. కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తూ వస్తున్నారు. రూపానందరెడ్డి నాయకత్వాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ మనస్ఫూర్తిగా అభినందించారని పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర- సిద్దవటం : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద లకు వరం లాం టిదని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య అన్నారు. సిద్దవటం ఆకుల వీధికి చెందిన పోలిశెట్టి శ్రీనివాసులు ఇటీవల అనారోగ్యంతో బాధపడు తున్నారు. మెరుగైన చికిత్స కోసం సీఎం సహాయనిధి పథకంకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ పథకం కింద 3,70,800 రూపాయలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల సిద్దవటం లోని బాధితుడు శ్రీనివాసులుకు అందించారు. కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పేదలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు ఈ పథకం అమలు చేస్తున్నారని దీనిని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగువాసి బాల సుబ్రమణ్యం ఆదేశాలతో సీఎం సహాయ నిధి చెక్కును బాధితుడికి అందించామన్నారు. బాధితుడు పోలిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ నా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం కోసం సియం రిలీఫ్ ఫండ్ కింద డబ్బులు మంజూరు కావడానికి కుప్పాల వెంకటసుబ్బయ్య చేసిన కృషి మరువలేనిదని అన్నారు.

ఆదర్శప్రాయుడు జ్యోతిరావు పూలే

(మొదటి పేజీ తరువాయి) అధిగమించాలంటే.. ఒక్క విద్య వల్లనే సాధ్యం అవుతుందని అనుభవ పూర్వకంగా గ్రహించిన అధ్యయనకర్త జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో (ఇంచార్జి) శ్రీనివాసులు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి (ఇంచార్జి) కృష్ణయ్య, కలెక్టరేట్ లోని అన్ని సెక్షన్ల సూపరింటెం డెంట్లు, కార్యాలయ సిబ్బంది, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిషోరి బాలికల సంరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-సిద్దవటం : కిషోరి బాలికల సం రక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీవో ఫణి రాజ కుమారి అన్నారు. గురువారం మండల కేంద్రమైన సిద్దవటంలోని ఎంపీడీవో సభా భవనంలో కిషోరి వికాసంపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఒకరోజు గ్రామ స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో యుక్త వయసు గల బాలికల సంరక్షణకై తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లా డుతూ 11 -18 ఏళ్ల బాలికలకు విద్య,ఆరోగ్యం, భద్రత ఆర్థిక స్వావలంభలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమన్నారు. బాలికలలో బాల్యం నుంచి యుక్త వయసు వరకు వివిధ దశల వారీగా వచ్చే మార్పులు సమస్యలపై అన్ని డిపార్ట్మెంట్ల వారీగా అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావా లని ఆమె పేర్కొన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ సునంద మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అడ్డుకొని బాలికల అభివృద్ధికి మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాల్యవివాహాలను నిర్మూలిం చాలని బాల్యవివాహాలను ఎవరైనా ప్రోత్సహిస్తే శిక్ష తప్పదు అన్నారు. ఐసిపిఎస్ లీగల్ ఆఫీసర్ సునీత రాజు,సోషల్ వర్కర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం ద్వారా చట్టరీత్యా నేరమని దీనిని ప్రోత్సహించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉందన్నా రు. అందువల్ల బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విలి యం, ఐసిడిఎస్ ఏ సిడిపివో శోభారాణి, వైద్యాధికా రులు శ్రీవిద్య, రాజ్యలక్ష్మి, ఏపీఎం సుజాత, ఏవో లక్ష్మిదేవి, ఆర్డబ్ల్యూఎస్ శివ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి దేవి, శ్రీవిద్య, వెలుగు సిబ్బంది, గ్రామ సమైక్య, మహిళా పోలీసులు, సిహెచ్ఓ శంషాద్ బేగం, ఏఎన్ఎంలు, ఎమ్మెల్ పీహెచ్ లు, అంగన్వాడి కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ ట్రైనింగ్‌లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-రామాపురం : ఉపాధ్యాయులకు రెసిడెన్షియల్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమాలు రద్దు చేయాలని, ప్రగతిశీల రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ ఎస్ మజా హరుల్ హక్ అన్నారు. స్థానిక రామాపురంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ జిల్లా ఆ జిల్లాలో నాన్ రెసిడెన్షియల్ గా శిక్షణ ఇవ్వాలని ఈ ప్రభుత్వానికి మరియు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న మొండి వైఖరితో అనుకున్నదే మొండిగా అమలు చేయడం వల్ల ఇప్పటికీ ఇద్దరు ఉపాధ్యాయులు మృతి చెందడం జరిగిందని ఈ విషయాన్ని తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. వెంటనే ఈ రెసిడె న్షియల్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమాలను రద్దు చేయా లని , వీరి మృతికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రగతి శీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ మజ హరుల్ హక్ , రాష్ట్ర కార్యదర్శి ఎస్ముని రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పురు షోత్తం రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓబుల్ రెడ్డి ఎస్ జక్రియ భాష, జిల్లా కన్వీనర్ లియా కత్ అలీ, కో కన్వీనర్ అస్మత్ భాషా, డిమాండ్ చేశారు. ఈరోజు విజయనగరం జిల్లా గజపతి నగరం, బాలాజీ పాలిటెక్నిక్ కాలేజ్ లో లీడర్షిప్ ట్రైనింగ్ లో శ్రీనివాస రావు అనే ఉపాధ్యాయుడు హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందడం ఉపాధ్యాయులను దిగ్భ్రాంతికి లోను చేసిందని అన్నారు. ఉపాధ్యాయుల జీవితాలతో ఆడుకుం టున్న రాష్ట్రస్థాయి అధికారుల మొండి వైఖరి నశించా లని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులందరికీ అందుబాటులో మండల లేదా డివిజన్ కేంద్రాల్లో శిక్షణ నిర్వహించాలే తప్ప రెసిడెన్షియల్ శిక్షణ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఆక్రమణలు తొలగించకపోతే ఉద్యమిస్తాం: సీపీఐ

విశాలాంధ్ర-గాలివీడు:ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనువాసులు హెచ్చరించారు.గురువారం మండలకేంద్రంలోని గేటు నాలుగురోడ్ల కూడలి వద్ద ఆక్రమణకు గురైన ఆర్ అండ్ బీ స్థలాన్ని స్థానిక సీపీఐ నాయకులతో కలసి ఆయన పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 2266 లో ఉన్న ఆర్ అండ్ బీ స్థలాన్ని ఇష్టానుసారంగా వాటాలు పంచుకుని అక్రమంగా రేకుల షెడ్లను ఏర్పాటు చెయ్యడం వారి బరితెగింపునకు నిదర్శనం అన్నారు.మరోవైపు ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ ను సైతం నామరూపాలు లేకుండా నేలమట్టం చెయ్యడం దారుణమ న్నారు.అక్కడితో ఆగక దర్జాగా ఆర్ అండ్ బీ జాగాను ఆక్రమించి రేకుల షెడ్లలో దుకాణాలు కొన సాగిస్తుంటే అధికారులు మీనమేషాలు లెక్కించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.దాదాపు నెల రోజుల నుండి ఆక్రమణదారులకు రెవెన్యూ,ఆర్ అండ్ బీ అధికారులు తాఖీదులు,హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వారు దుకాణాలను కొనసాగిస్తున్నారంటే ఇందులో అధికారుల ప్రమేయం ఉందన్న సందేహం వ్యక్తం చేశారు.వెంటనే ఆక్రమణదారులపై కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానికులతో కలసి ఉద్యమిస్తామన్నారు.ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు కృష్ణమూర్తి,భాస్కర్ యాదవ్,ఓబులేసు, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట ఎంపీడీవోగా కెఆర్ఎం ప్రసాద్

విశాలాంధ్ర – ఒంటిమిట్ట : ఇంచార్జి ఎంపీడీవోగా పంచాయతీ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న కేఆర్ఎం ప్రసాద్ గురు వారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏవోగాపని చేస్తున్న సోమశేఖర్ ఇప్పటివరకు ఇన్చార్జి ఎంపిడిఓ గా విధులు నిర్వహించారు. ఆయన తప్పించి ఈవో పీఆర్డికి ఎంపీడీవోగా పూర్తి బాధ్యత లు అప్పగించారు.

విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర – బద్వేలు : పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు 300 మందికి క్రిస్మస్, నూతన సంవత్సరాలను పురస్కరించుకొని ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. బద్వేల్ నియోజక వర్గ పరిధిలోని బద్వేలు బాలాయపల్లె కోన సముద్రం ఆర్. సీ.ఎం. ప్రాథమిక పాఠశా లు నంది పల్లెలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న బాల, బాలికలకు సంస్థ ప్రతినిధులు ఎల్. ప్రసాదరెడ్డి, జి. శ్రీకాంత్ రెడ్డి దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహకరంగా చదువులో రాణించాలనే ఉద్దేశంతో పండుగ సమయాలలో ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నా రు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎయిడ్స్ రోగులను ప్రేమతో ఆదరించండి

విశాలాంధ్ర-కడప : డిసెంబర్ ఒకటవ తేదీ వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలోని డి.ఎం అండ్ హెచ్.ఓ ఛాంబర్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎస్.ఏ. రాయల్ కరీముల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సోషల్ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి వారి సభ్యులు తయారు చేసిన ఎయిడ్స్‌కు గురైన వారిని దూరం చేయవద్దు వారిని ప్రేమతో ఆదరించండి అనే స్టిక్కర్ పోస్టర్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు, డిఐఓ డాక్టర్ ఉమామహేశ్వర కుమార్, డి.పి. ఎం.ఓ డాక్టర్ శశిభూషణ్, డాక్టర్ రమేష్ పి.ఓ- ఆర్.బి.ఎస్.కే, డెమో భారతి ఆవిష్కరించారు.

గ్రామాలు అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి

విశాలాంధ్ర-కలసపాడు : గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉంటే ఆ గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని స్వామి శరణానంద తెలిపారు. గురువారం ఉదయం కలసపాడు లోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యం లో మహా రుద్రపూజ నిర్వహించారు .స్వామి శరణానంద మాట్లాడు తూ గ్రామంలో ఏ కార్యక్రమం చేయాలన్నా అందరూ ఐక్యం మత్యంగా వుండాలన్నారు. ఒక కార్యక్రమము చేసేముందు మనసు నిచ్చల స్థితిలో ఉండాలన్నారు లేని పక్షంలో ఏపని కూడా చేయలే రన్నారు శివ నామస్మరణ చేయడముతో మనసు శాంతిస్తుం దన్నారు. పల్లెలు ప్రశాంతతతో నిండి ఉంటాయాన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమ ములో ఎం పి డి ఓ మహబూబి ఉపాధ్యాయులు రమణారెడ్డి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణారెడ్డి సంఘ సేవకులు ఆర్మీ అధికారి వెంకటరామిరెడ్డి పులి వీరారెడ్డి గోపాలరెడ్డి మెడికల్ రవి భక్తులు పాల్గొన్నారు.

వృత్తి విద్య నైపుణ్య కోర్సులపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-కలసపాడు : విద్యార్థులు వృత్తి విద్యా నైపుణ్య కోర్సుల మీద అవగాహన పెంచుకోవా లని కేజీబీవీ కలసపాడు ఎస్ఓ రెడ్డిజ్యోతి తెలిపారు.గురువారం పాఠశాలలోని 9,10వ తరగతి ఇంటర్ విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్లో భాగంగా పోరుమామిళ ఉన్నటువంటి శివఫ్లెక్స్‌ప్రింట్ పారిశ్రామిక క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని సందర్శించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ గురించి ఎస్ ఓ గారు మాట్లాడుతూ ఒకేషనల్ ఎడ్యుకేషనల్ భాగంగా ఐటీ అండ్ టి సి ఎస్ కోర్సుద్వారా విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ,ఉపాధి అవకా శాలు త్వరగా లభిస్తాయని మరియు వృత్తివిద్యా నైపుణ్య కోర్సుల మీద అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వృత్తివిద్య ఉపాధ్యాయురాలు వి.ఉమాదేవి పాల్గొన్నారు.

భాగవత సమాజ సభ్యులకు కళాకారుల పింఛన్ మంజూరు చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమ జిల్లాలలో భాగవత సమాజ సభ్యులకు కళాకారుల పింఛన్ మంజూరు చేయాలని భాగవతులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించారు. ఆ మేరకు వినతిపత్రం పంపారు. ఆ వివరాలిలావున్నాయి. నిరంతరము గ్రామాలలో భాగవత సప్తాహములు ఏర్పాటు చేసి ప్రజలలో ధార్మిక చింతన భక్తి భావము వ్యాప్తి చేయడానికి కృషి చేస్తున్నారు. ఇప్పటివరకు సీమ వ్యాప్తంగా 5000 మంది భాగవత సమాజ సభ్యులు ఈ ప్రయ త్నంలో నిమగ్నమై ఉన్నారు. నిరంతరం ధార్మిక చింతన భాగవత ధర్మాన్ని వ్యాప్తి చేయడం భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రజలలో అవగాహన కల్పిస్తూ వీరు పల్లెల్లో కృషి చేస్తూ ఉన్నారు. ఈ భాగవత సమాజ సభ్యులందరికీ ప్రభుత్వం కళాకారుల పింఛన్ మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నా ము. ఈ భాగవత సమాజ సభ్యుల్లో ఎక్కువమంది 50 ఏళ్లకు పైబడిన వయస్కులే ఉంటారు. ప్రభుత్వం దయ ఉంచి భాగవత సమాజ సభ్యులకు కళాకారుల పింఛన్ అందించడానికి రాష్ట్ర ప్రభు త్వం చొరవ చూపాలని ప్రార్థిస్తున్నాము. దయచేసి తమ అభ్యర్థ లను మన్నించవలసిందిగా విజ్ఞప్తి చేసినట్లు వారు వెల్లడించారు.

జ్యోతిరావుపూలేకు ఘన నివాళి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని బాకరాపురం మాజీ సీఎం క్యాంపు కార్యాల యంలో గురువారం మహాత్మారావుపూలేకు వైసీపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. పూలేరావు వర్ధంతిని పురస్కరిం చుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంత రం పూలేరావు సేవలను కొనియాడారు. కార్యక్ర మంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఏపీజీబీ డిజిటల్ సేవలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్ర ప్రగతి గ్రామీణబ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు నందు అన్ని డిజిటల్ సేవలు సౌకర్యం కలదన్నారు రూపే కార్డ్ సదుపా యం కూడా ఉందని ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు ఉన్నాయ న్నారు. ఏ బ్యాంకు ఖాతాదారుడైన మా బ్యాంకు వ్యాపార ప్రతినిధి వద్ద ఆధార్ కార్డుతో ఆర్థిక లావా దేవీలు జరుపుకునే అవకాశం కూడా ఉందన్నారు ఇలా ఎన్నో ఆకర్షణమైన పథకాలు ఉన్నాయని తెలిపారు ఖాతాదారుల శ్రేయస్సు తమ ప్రధాన ఉద్దేశం అన్నారు టర్మ్ డిపాజిట్లపై తమ బ్యాంకు అధిక వడ్డీ అందిస్తుందన్నారు. డైరీ లోన్స్ ఎడ్యుకేషన్ లోన్ కార్ లోన్ హౌసింగ్ లోన్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మేడా వెంకట గణేష్, అధ్యాపకులు రామచంద్రారెడ్డి, రామయ్య విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప కథారచయిత...

(మొదటి పేజీ తరువాయి) రామారావు వ్యాఖ్యానించా రంటే కేతు రచనలను అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ప్రసిద్ధ తెలుగు రచయిత్రి ఆచార్య కాత్యాయనీ విద్మహే కీలక ఉపన్యాసం చేస్తూ వర్తమాన సామా జిక దుర్మార్గాలను సాంస్కృతిక కోణం నుంచి ఎదుర్కొన్న రచయిత కేతు విశ్వ నాథ రెడ్డి తెలిపారు. కులాలు మతాలు రద్దయిపోయి ప్రజల్లో సమానత వచ్చేవర కు కేతు సాహిత్యాన్ని చదవవలసిన అవసరం ఉందన్నారు. సాహిత్య సాంస్కృ తిక విప్లవం కేతు విశ్వనాథ రెడ్డి తన రచనల ద్వారా చేశారని సభాధ్యక్షులు ఆచార్య ఎం.ఎం. వినోదిని అన్నారు. తెలుగుశాఖ ఆచార్యులు ఎన్. ఈశ్వర రెడ్డి అతిథులను ఆహ్వానించగా, అతిథి, కీలకోపన్యాసకులు ఆచార్య కాత్యాయనీ విద్మహే ను తెలుగుశాఖాధిపతి ఆచార్య పార్వతి సభకు పరిచయం చేశారు. ఆర్ట్స్ విభాగ డీన్ ఆచార్య కంకణాల గంగయ్య, తెలుగుశాఖ ఆచార్యులు రమాదేవి, కవిత విద్య సాంస్కృతిక సేవ సంస్థ వ్యవస్థాపకులు అలపర్తి పిచ్చయ్య చౌదరి, ఆచార్య కృష్ణ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-రాయచోటి: దేశవ్యాప్తంగా శ్రీ ప్లాంటేషన్ డ్రైవ్‌తో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన 90 సంవ త్సరాల సేవను జరుపుకుం టోందని రిజర్వ్ బ్యాంక్ ప్రతినిధి నవీన్ చిరినెల్లి, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. ఆర్‌బిఐ 90 వసంతాల సందర్భంగా గురువారం రాయచోటిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిజర్వు బ్యాంకు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ప్రతినిధి నవీన్ చిరినెల్లి, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ భాష, రాయచోటిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జామ, మామిడి, నిమ్మ, జాము (నేరేడు), సపోటాతో సహా వివిధ రకాల ఫలాలను ఇచ్చే మొక్కలు నాట బడ్డాయని తెలిపారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి, జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి గ్రీన్ కవర్‌ను పెంచడం యొక్క ప్రాముఖ్యతను కూడా ప్లాంటేషన్ డ్రైవ్ నొక్కి చెప్పిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ ప్రతినిధులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని 18 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ తనిఖీల్లో భాగంగా నవంబర్,29 నుండి డిసెంబర్,5 తేదీ వరకు సామాజిక తనిఖీలు ఉంటాయని మండల కేంద్రమైన సిద్ధవటం ఉపాధి హామీ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో సామాజిక ఉపాధి హామీ తనిఖీల్లో భాగంగా ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నరసిం హులు, స్టేట్ రిసోర్స్ పర్సన్, భాస్కర్ హౌసింగ్ ఏఈ చెన్నయ్య,, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దంపతులు పేరు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-రామపురం : మూలస్థానేశ్వర స్వామి (శివాలయం హసనాపురం) శివాల యంలో డిసెంబర్ 7న ఆర్ష విజ్ఞాన పరిషత్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించే శ్రీ సుబ్రహ్మణ్య మూల మంత్రం తో సహస్ర ఆవృత్తుల హోమం లో పాల్గొనదలచిన దంపతులు వేయి రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు డిసెంబర్ 7న సుబ్రమణ్య షష్టి సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య మూల మంత్రముతో సహస్ర ఆవృత్తుల హోమం విష్ణుభట్ల లక్ష్మీపతి ఘనపాటి సోమయాజులు ఆధ్వర్యంలో హోమం నిర్వహిస్తున్నారు ఆసక్తి గల దంపతులు గంగ భవాని మూల స్థానేశ్వర స్వామి దేవస్థానం ఎస్ బి ఐ రామపురం బ్రాంచ్ పేరుపై 1000 చెల్లించి వారి గోత్రం నామాలతో హోమం చేయవచ్చునని తెలిపారు.

సమస్యల సుడిగుండంలో పులివెందుల

(మొదటి పేజీ తరువాయి) డబ్బు గురించి కమిషనరు మున్సిపల్ అధికారులను ఆరా తీశారు. మున్సిపల్ అధికారులు తిట్కో ఇళ్ల సమస్య డబ్బు ప్రజలకు ఇంకను ఎందుకు ఇవ్వలేదని వాటిని మీ దగ్గర ఎందుకు డబ్బు పెట్టుకున్నారని నిలదీశారు. ఇంకా కొన్ని చిన్న చిన్న సమస్యలు సమస్యల పైన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాదును అడగగ ఇన్ని ఎన్నో సమస్యలు పులివెందుల మున్సిపాలిటీలో తిష్ట వేసి ఉండగా వాటిని పరిష్కరించే దిశగా పాలకవర్గం ప్రయత్నించలేదే అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి నేను హాజరైతే నిధులు లేవు పనులు కాలేదు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదు అని మీరు మాకు ఇప్పుడు చెప్తున్నారని.. ప్రభుత్వం దృష్టికి మీరు ఎందుకు తీసుకుపోయి సమస్య గురించి విషయం చెప్పి నిధుల ఎందుకు అడగలేదు ఆయన అధికారులను ప్రశ్నించారు. అలాగే మా కూటమి ప్రభుత్వం మున్సిపల్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని నిధుల విషయమై మీరు పనుల విషయమై మా దృష్టికి తెస్తే నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశలో పూనుకుంటానన్నారు. అలాగే కమిషనర్ చైర్మన్ వస్తే నేను కూడా ఆర్ఎంపీ అధికారులను సంప్రదించి రింగ్‌రోడ్లో వెలగని లైట్ల గురించి వాకప్ చేద్దామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ ఇంతవరకు 800 లైట్లు తమ సొంత ఖర్చుతో వీధి దీపాలు వేశామని.. అయినా ఇంకా కొత్తగా ఉందన్నారు ప్రభుత్వ సహకరిస్తే పులివెందుల పట్టణంలో వెలుగును నింపవచ్చని అలాగే పట్టణంలో నీటి సమస్యను కూడా ప్రభుత్వము తోడ్పాటు ఇస్తే తీర్చవచ్చు అన్నారు. ఈ నీటి సమస్యలో కొంతమంది లోకల్ లీడర్లు 60 హెచ్పి మోటర్లు టెండర్ల విషయంలో అడ్డ తగులుతున్నారని వాటిని పరిష్కరించే దిశలో ఉన్నామన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కలగజేసుకుంటూ లోకల్ లీడర్లు నేషనల్ లీడర్లు అంటూ ఎవరూ లేరని ఎవరైనా కాంట్రాక్టర్లు పనిచేయకుంటే బ్లాక్ లిస్టులో పెట్టమన్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించే దిశలో ఉండాలన్నారు. అలాగే కొద్దిసేపు కౌన్సిలర్ గంగా మహేశ్వర్ రెడ్డి తమ సమ స్యల పైన రుస రుసలాడారు. పులివెందుల మున్సిపాలిటీలో ఆరు గ్రామాలు ఆనాడు విలీనం చేశారని ఆరు గ్రామాలైన బ్రాహ్మణ పల్లెలోసమస్యలు తీష్ట వేసి ఉన్నాయన్నారు. అవును మాత్రమే అధికారులు పట్టించుకుంటున్నారని మున్సి పాలిటీలో కలిసిన మా వార్డును పట్టించుకోలేదన్నారు.ఎన్ని మార్లు అధికారు లకు మొర పెట్టుకున్న శూన్యమన్నారు. పాత పనులకే దిక్కులేదు గాని ఇప్పుడు మరలా కొత్త పనులకు టెండర్లు పిలుస్తున్నారని ఇదెక్కడి న్యాయమన్నారు. పాత పనులకు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని పనులు పూర్తిగా కాలేదని అవి పట్టించుకోకుండా కొత్త పనులకు టెండర్లు పిలవడం శోధించమన్నారు సొంతపార్టీ కౌన్సిలర్ సమస్యల పైన చైర్మన్ వరప్రసాద్ను నిలదీశారు. అలాగే ఇంటి డోర్ నెంబర్ల పైన కూడా కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి కమీషనరతో వాదులాడారు. ఒకాను సందర్భంలో కౌన్సిలర్ పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ కౌన్సిలర్ అడిగిన ప్రశ్నకు వివరణ ఇస్తున్న అర్థం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. అలాగే కొంతమంది కౌన్సిలర్స్ కూడా తమ వార్డులో ఉన్న సమస్యలపై సర్వ సర్వసభ్య సమావేశంలో చెప్పారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తో మీ ప్రభుత్వం మాకు సహకరిస్తే పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేసి ఉత్తమ మున్సిపాలిటీ గా పేరు తెచ్చుకుంటామన్నారు. మీరు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కాంట్రాక్టర్లకు చెల్లించే విధంగా ప్రయత్నించాలని ఎమ్మెల్సీని చైర్మన్ కోరారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి స్పందిస్తూ సీనియార్టీ ప్రకారము బిల్లులన్నీ కాంట్రాక్టర్లకు చెల్లిస్తామని తమ కూటమి ప్రభుత్వం మీ ప్రభుత్వం మాదిరి కాదని మా ప్రభుత్వంలో చేసిన మీరు మీరు చెట్టు బిల్లులన్నీ మీ ప్రభుత్వంలో చెల్లించలేదని అయితే ఈనాడు మా ప్రభుత్వం వచ్చాక మీ బిల్లులన్నీ చెల్లించే దానికి కట్టుబడి ఉంటామన్నారు. మున్సిపల్ అధికారులు పనితీరు మార్చుకొని ప్రజలకు మేలు చేకూర్చే విధంగా పనిచేయాలని సూచించారు.

దోమల నియంత్రణ - మనందరి బాధ్యత

విశాలాంధ్ర- పులివెందుల: దోమల నియంత్రణ మన బాధ్యతని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. పులివెందుల అర్బన్ పరిధిలోని నగరిగుట్టలో గురువారం ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించాకోవాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యకమములో ఆరోగ్య కార్యకర్త చిలకమ్మ, ఆశా కార్యకర్తలు రామీజా, రామాంజులమ్మ పాల్గొన్నారు.

అంతిమ సంస్కారానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ సమీపంలో చిన్న గుడిసె లో ఇడ్లీ దోశ టిఫిన్ పెట్టుకుని జీవనం సాగిస్తున్న కడు నిరుపేద చెన్నూరు శివకుమార్ (57) అలియాస్ చిన్నబ్బి ఆకస్మికంగా మృతి చెందారు.మృతుని కుటుంబం కడు పేదరికంలో ఉన్నందున అతని అంతిమ సంస్కారానికి ఆర్ఎస్ రోడ్డులోని అదర్శ స్కూల్ సమీపంలో సిఎంఆర్ ఇంటి పక్కన టి, కాఫీ,కూలింగ్ షాపు యజమాని కీర్తిపాటి చంద్రశేఖర్ రాజు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి 2000 రూపాయలు నగదు అందజేసి మానవత్వం చాటుకున్నారు. అదేవిదంగా మాన వతా సంస్థ ఛైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ ముందుకు వచ్చి సంస్థ తరపున 1000 అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మొత్తం 3000 రూపాయలు అందజేశారు. మానవతా సంస్థ తరపున సదరు దాత టి, కాఫీ, కూలింగ్ షాపు యజమాని కీర్తిపాటి చంద్రశేఖర్ రాజుకు సంస్థ తరపున ప్రత్యేక అబినందనలు తెలిపారు.

సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - జమ్మలమడుగు : సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది జ్యోతిరావు పూలే అని రాష్ట్ర హస్తకళలాభివృద్ధి కార్పొరే షన్ మాజీ చైర్ పర్సన్ బడిగింజల విజయలక్ష్మి, బడిగిం జల చంద్రమౌళి పేర్కొన్నారు. గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా జమ్మల మడుగు పట్టణం లోని ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

..సంతోషంగా ఉంది

(మొదటి పేజీ తరువాయి) గురికాకుండా ఉండాలంటే గోశాలకు తరలించడమే మం చిదన్నారు. ఇప్పటికే గోశాలకు కావలసిన అన్ని వసతులు ఉన్నాయని చిన్నచిన్న పనులు ఉన్నప్పటికీ త్వరలో వాటిని కూడా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీరాములు, వెటర్నరీ అసిస్టెంట్లు గో సంరక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజలు రెడ్‌బుక్ రాస్తున్నారు: ఎమ్మెల్సీ పి.ఆర్.

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలు కూటమి ప్రభుత్వం పై రెడ్ బుక్ రాస్తున్నారని, శాంతి భద్రతలు ఇలానే కొనసాగితే నామరూపల్లే కుండా చేస్తారని ఎమ్మెల్సీ పొన్నపు రెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం జమ్మల మడుగు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పి.ఆర్ మాట్లాడుతూ జమ్మలమడుగులో గతంలో ఇలాంటి పరిస్థితు లు ఎప్పుడు చూడలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి జమ్మలమడుగులో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందన్నారు. గత నాలుగు రోజుల నుండి ఇద్దరు నాయకులు వారి ఆదాయం కోసం కొట్లాడుతుంటే పోలీసులు కాపలా కాస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు శాంతిభద్రతల పై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారుల సైతం రాజకీయ నాయకులు చెపితేనే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నట్లు వ్యవహారం చడం దారుణమన్నారు. అక్రమా లు, దౌర్జన్యాలు చేస్తున్న వారికి పోలీస్, రెవెన్యూ శాఖలు అండగా నిలుస్తున్నాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తుందో చెప్పలేని దయనీయ పరిస్థితులలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, కే.కే కొండారెడ్డి, దన్నవాడ మహేశ్వర్ రెడ్డి, ఉప్పలపాటి యోబు, మార్బుల్ శ్రీను, కౌన్సిలర్ గౌరీనాథ్, కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్ భాష, నాగేశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం చొరవతో కోడూరు- వెంకటగిరి రోడ్డుకు మహర్దశ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కోడూరు వెంకటగిరి రోడ్డు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో కోడూరు వెంకటగిరి రోడ్డుకు మహర్దశ వచ్చిందని కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్,జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, తెలుగుదేశంపార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఉప ముఖ్యమంత్రి కోడూరు వెంకటగిరి రోడ్డు వివరాలు పంపమని పార్టీ కార్యాలయం నుండి ఆదేశాలు రావడంతో గురువారం హుటాహుటిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తాతంశెట్టి నాగేంద్ర,ముక్కా సాయివికాస్ రెడ్డి,ఆర్ అండ్ బి డిఇఇ జయచంద్రారెడ్డి కలిసి వెళ్లి 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారి స్టార్టింగ్ పాయింట్ నుండి కెఆర్ కండ్రిక ఎస్ఆర్ఎస్ గిరిజన కాలనీ వరకు రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోడూరు వెంకటగిరి రోడ్డు మ్యాప్ ను పరిశీలించారు. సుమారు 25 కిలోమీటర్లు ఉందన్నారు.ఇటు కోడూరు నుండి 8.9 కిలోమీటర్లు,అటు వెంకటగిరి నుండి 6 కిలోమీటర్లు రోడ్డు పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 10.9 కిలోమీటర్లు ఫారెస్ట్ అనుమతి లేక ఆగిపోయిన రోడ్డు పనుల వివరాలన్నీ ఉపముఖ్యమంత్రి కి పంపిస్తామని ఎమ్మెల్యే నాగేంద్ర తెలిపారు. కోడూరు వెంకటగిరి రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే ప్రయాణం సులభతరమే కాకుండా వ్యాపార లావాదేవీలు పెరిగిపోయి ప్రభుత్వానికి ఆదాయం పెరిగిపోతుందన్నారు.

కస్తూరిబా హై స్కూల్‌కు బీరువాలు వితరణ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని పెద్దముడియం మండలంలో పెద్దపసుపుల కస్తూరిబా హైస్కూల్ కు జమ్మలమడుగు పట్టణానికి చెందిన లైసెన్స్ మున్సిపల్ సర్వేయర్ గొందిపల్లి సంజీవ రాయుడు రూ.30,000/- విలువ గల 2 బీరువా లు గురువారం ఉదయం వితరణగా అందజేసినట్టు పెద్దముడియం మండల విద్యా శాఖాధికారి చింతకాయల చౌడయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ చౌడయ్య మాట్లాడుతూ దాతలు కస్తూర్బా హైస్కూల్ కు ఉపాధ్యాయుల అవసరం కోసం రెండు బీరువాలు అందజేయడం సంతోషించతగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా దాతను పెద్ద పసుపుల జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ బి.శ్రీనివాసరెడ్డి, కస్తూర్బా హైస్కూల్ ప్రిన్సిపల్ మౌనిక ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మానవ జాతి వున్నంతవరకు ఆదర్శ మూర్తిగా మహాత్మా జ్యోతిరావు పూలే పేరు నిలిచిపోతుంది. పూలే 134వ వర్ధంతి ని పురస్కరించుకుని నివాళు లు అర్పించిన మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ బాష,నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి కమలాపురం అసెంబ్లీ ఇంచార్జ్ నరేన్ రామాంజనేయులు రెడ్డిలు కొనియాడారు గురువారం నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు మహాత్మ జ్యోతిబా పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సీనియర్ నాయకులు రెడ్డెం వెంకట సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు గంగరాజు, రామ్ లక్ష్మణ్ రెడ్డి, త్యాగరాజు, సుదర్శన్ రెడ్డి,మహమ్మద్ షఫీ, బండి ప్రసాద్, రెడ్డి ప్రసాద్, బసవరాజు, చాక్లెట్ గౌస్, మోతుకూరు సుబ్బరాయుడు, శ్రీరంజన్ రెడ్డి, రామ చంద్రయ్య, మల్లికార్జున, రామకృష్ణారెడ్డి, నాయకులు పులి సునీల్ కుమార్, దాసరి శివ, వేణు గోపాల్ నాయక్, కరీముల్లా, కుప్పాల శివా యాదవ్,మాస్టర్ అహ్మద్,బీహెచ్. ఇలియాజ్,నాగరాజు, వినోద్ కుమార్,కంచుపాటి బాబు, సందీప్ రెడ్డి, బలరాం, షఫీ ఉల్లా, రాయల్ బాబు, జప్పుల్ల, షిండే రవి,ఆర్ వి రమణ, శంకరాపురం సింధు, మున్నా, ఆదినారాయణ, హెచ్ రహీం, యాసీన్, బాదుల్లా, చాన్, సాయి హుస్సేన్, అక్బర్ అలీ, గులాం గౌస్, మురళి, నాయకురాళ్లు పత్తి రాజేశ్వరి, ఉమామహేశ్వరి, కృష్ణవేణి, మరియలు, నారాయణమ్మ, భాగ్యమ్మ, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డిని రాజంపేట లోని రహదారులు మరియు భవనాల శాఖ అతిథి గృహంలో రాజంపేట సబ్ కలెక్టర్ వైదియా దేవి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, కడప జిల్లా పర్యటనలో భాగంగా రాజంపేట మీదుగా వెళుతూ... ఆర్ అండ్ బి అతిథి గృహంలో రహదారుల మరమ్మత్తు పనులపై రహదారులు మరియు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సందర్భంగా రాజంపేట సబ్ కలెక్టర్ మంత్రివర్యులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు, రాజంపేట సబ్ కలెక్టర్ తో రహదారుల మరమ్మత్తు పనులు, తదితర అంశాలపై చర్చించారు.

పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో గురువారం నాడు జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని వేడుకలను కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రి డివిల్ రవీంద్రారెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ వలి ఆదేశాల మేరకు జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్ యూనిట్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జగన్, శారద స్వప్న, బాలసుబ్బయ్య, తులసి, కుమారి, సందీప్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విధివంచితులకు భరోసా

(మొదటి పేజీ తరువాయి) డీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుత నెల నుంచే అమలులోకి వచ్చినట్లు పేర్కొన్నారు.

సంస్కరణల బాటలో: రాష్ట్రంలో ఎన్డీఏ సర్కార్ అధికా రంలోకి వచ్చాక ఎన్నికల హామీలో భాగంగా పింఛన్ పెంపును అమలు చేయడంతో పాటు పంపిణీలో ఇబ్బం దులను తొలగించింది. వరుసగా రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా ఈ మొత్తాన్ని మూడో నెలలో తీసుకొనే వెసులుబాటును కల్పించింది. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ విధానం అమలు లో ఉంది. వైకాపా అధికారంలోకి వచ్చాక దీనిని రద్దు చేయడంతో ఎంతో మంది లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం ఎప్పుడు చేస్తారు?

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఆర్సెలర్ మీట్టల్ - నిప్పన్ స్టీల్ ఇండియా ఉమ్మడిగా 1,47,162 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఉక్కు ఫ్యాక్టరీ కి కావలసిన అనుమతులు, కేటాయింపులకు ఉపక్రమించిన కూటమి ప్రభుత్వం కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంపై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమ కేంద్ర బిందువు కడప జిల్లాలో 20వేల కోట్ల అంచనా వ్యయంతో, 10లక్షల టన్నులు సామర్థ్యంతో ప్రత్యక్షంగా 25వేలు, పరోక్షంగా 1 లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 2007 జూన్ 10వ తేదిన జమ్మలమడుగు మండలం, వేముగుంటపల్లి, తుముగుంటపల్లి, బొమ్మేపల్లి, అంబవరం, చిటిమిటిచింతల వద్ద ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఒయంసి) అధినేత గాలి జనార్ధన్ రెడ్డి అధ్వర్యంలో బ్రహ్మణి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి శంఖుస్థాన చేశారు. ఒప్పందం ప్రకారం స్టీల్ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయకుండా ప్రభుత్వ నిభందన లను ఉల్లంఘించారన్న ఆరోపణలతో కేటాయింపులన్నీ రద్దు చేయబడ్డాయి. బ్రహ్మణి స్టీల్ ప్లాంట్ స్థానంలో ప్రభుత్వమే ఉక్కు ఫ్యాక్టరీ చేపట్టాలని సిపిఐ, ప్రజాసంఘాల నేతృత్వంలో ధర్నాలు, పికెటింగ్లు, నిరాహారదీక్షలు, పాదయాత్రలు, సంతకాల సేకరణ, మానవహారాలు రౌండ్ టేబుల్ సమావేశాలు దశలవారి పోరాటాలు చేపట్టి సియం నుండి పియం వరకూ కదిలించడం వల్ల 2014లో మార్చి 1న రాష్ట్ర విభజన బిల్లులో ఉక్కుఫ్యాక్టరీ చేర్చడం జరిగింది. రాష్ట్ర విభజనానంతరం 2014 మే 7న జరిగన సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు కేంద్రంలో మోడీ అధికారంలోకి రావడం జరిగింది. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచన ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేయలేదని అప్పటి రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, బీటెక్ రవి 2018 జూన్ 20న కడప జిల్లా పరిషత్ ఆవరణలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి జిల్లా వ్యాప్తంగా ఆందోళన అనంతరం బంద్ చేపట్టడంతో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉక్కు ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని దీక్షలు విరమింపజేసి 2018 డిసెంబర్ 27న మైలవరం మండలం, కంబాల దిన్నెలో 18000 కోట్ల అంచనా వ్యయంతో 30 లక్షల టన్నుల సామర్థ్యంతో రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసి 3000 ఎకరాల భూమిని కేటాయించింది కానీ నిర్మాణానికి నోచుకోలేదన్నారు. ప్రస్తుతం సీఎం రమేష్ కూటమి ఒప్పందాల్లో భాగంగా బిజెపి తరపున అనకాపల్లి ఎంపీ స్థానానికి పోటీ చేసి గెలిచారన్నారు. అనకాపల్లి లో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి చర్యలు ప్రారంభించిన నేపథ్యంలో గతంలో కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం దీక్షలు చేపట్టిన సీఎం రమేష్, శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫ్యాక్టరీ నిర్మాణం పై స్పష్టమైన ప్రకటన చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2019 ఏప్రిల్ 11న జరిగిన సాధారణ ఎన్నికల్లో వై.యస్. జగన్ మోహన్రెడ్డి అధికారంలోకి రావడంతో 2019 డిసెంబర్ 23న జమ్మలమడుగు మండలం, సున్నపురాల్లపల్లె వద్ద 15000 కోట్ల అంచనా వ్యయంతో, 30 లక్షల టన్నుల సామర్థ్యంతో ఏపి ఇంటిగ్రేటెడ్ హైగ్రేడ్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ముచ్చటగా మూడో ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశాడు. ఫ్యాక్టరీ కోసమని మరో 3వేల ఎకరాల భూమిని, ఏపిఎంసి ద్వారా ఓబుళాపురం మైనింగ్ గనులు, గండికోటనుండి నీటిని కేటాయించి మూడు సంవత్సరాలయినా ఎలాంటి నిర్మాణానికి నోచుకోలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్. కె. రామకృష్ణ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్రతో రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాలమీద కె.ఎస్. డబ్లు (జిందాల్) స్టీల్ యాజమాన్యంతో ఒప్పందం చేసుకుని నాలుగోసారి శంఖుస్థాపన చేశారు కానీ నిర్మాణం చేయలేకపోయారు.పది సంవత్సరాల మోడీ పాలనలో రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాల్లో ముఖ్యమైన ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజి, ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు వంటి వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఎగువభద్రకు జాతీయహోదా, క్రిష్ణా జలాల పునఃసమీక్ష పేరుతో రాష్ట్రానికి, రాయలసీమకు తీవ్ర అన్యాయానికి ఒడిగట్టింది. జిల్లాలో ఉన్న చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, నందలూరు ఆల్విన్, స్పిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలు, చిన్నా చితక పరిశ్రమలు మూతపడి అందులో పనిచేసేవారు వీదినపడ్డారు. కరువు, వలసలు, ఆత్మహత్యలకు నిలయంగా మారిన కడప జిల్లాలో అపారమైన ఖనిజ సంపధ, విస్తారమైన భూములు, మానవ వనరులకు కొదువలేదు, అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు పారిశ్రామిక అభివృద్ధికి కావలసిందల్లా పాలకుల చిత్తశుద్ధి. స్వాతంత్ర్యానికి పూర్వం నుండి రాయలసీమ వెనకబాటుతనంపై, పాలకుల నిర్లక్ష్యంపై అవిశ్రాంత పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి. పాలించిన వారిలో కూడా ఎక్కువమంది సీమ నుండి ప్రాతినిధ్యం వహించిన వారే అయినప్పటికీ ఒప్పందాలు ఉల్లంఘించబడి, హక్కులు, అవకాశాలను ఈప్రాంత ప్రజలు కోల్పోయారు. పదవులు, పరువులు పోయిన పెద్దలు దద్దమ్మలంత మంత్రి పడవులు ఎట్టైనా మళ్లీ రాబట్టాలని ప్రాంతీయ ఉద్యమాలకు తెరలేపుతూ వస్తున్నారు.

సామాజిక విముక్తి ప్రధాత మహాత్మా జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కుల వివక్షకి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు... సమానత్వం, సాధికారతకై నిర్విరామ కృషి సలిపిన మహానీయు డు... దురాచారాలను, సాంఘిక దురాగాతాలను ఎదురించిన సామాజిక కార్యకర్త... మహాత్ముడిగా కొనియాడ బడే జ్యోతిరావ్ పూలే వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీలోని వారి కార్యాలయం నందు జ్యోతిబా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్ బాబు, టీడీపీ బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండ రామ్. ఈ కార్యక్రమంలో కడపజిల్లా టీడీపీ ఉపాధ్యక్షు డు ఆమూరి బాలదాసు, టీడీపీ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ టీడీపీ నాయకులు కరీముల్లా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రూ.వందల కోట్లు ఏమయ్యాయి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల సుందరీకరణ పేరిట మంజూరు చేసిన వందలాది కోట్లరూపాయలు ఏమైనట్లు అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్రెడ్డి ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశానికి హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పట్టణ సుందరీకరణ పేరిట సుమారు రూ.650కోట్లు నిధులు విడుదలయ్యా యన్నారు. కానీ ఆ నిధులు ఏమయ్యాయో ఎక్కడ ఖర్చు చేశారో ఎవ్వరికీ తెలియదన్నారు. అండర్ డ్రైనేజీ సిస్టమ్, రహదారులు అధ్వానస్థితిలో ఉన్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తే ఇంకా రూ.125కోట్లు వెచ్చిస్తే కానీ పులివెందుల అభివృద్ధి జరిగే పరిస్థితి కనిపించలేదన్నారు. ఇంకా చాలా ప్రాంతాలల్లో వివిధ సమస్యల తిష్టవేశాయన్నారు. మరి ఈ ఐదేళ్ల పానలో పులివెందుల అభివృద్ధి ఏపాటితో మాజీ సీఎం జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్రెడ్డి, వైసీపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

ప్లాస్టిక్ రహిత నగరంగా కడపను చేద్దాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ రహిత నగరంగా చేయా లని కమిషనర్ మనోజ్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నగరంలోని పలు షాపులలో దాడులు నిర్వహించి ప్లాస్టిక్ వాడుతున్న వారిపై జరిమానా విధించామని శానిటరీ సూపర్వై జర్. లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడడం వలన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అటువంటి ప్లాస్టిక్కు నివారించేందుకు జిల్లా కలెక్టర్, కమిషనర్ మనోజ్ రెడ్డి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడితే పలు రకాల క్యాన్సర్ వ్యాధుల బారిన పడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ దాడులలో ప్లాస్టిక్ వాడుతున్న వారి పై రూ 12600 . గిరిమానా విధించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాబు, విద్యానంద్, సిబ్బంది పాల్గొన్నారు.

... భరోసా పింఛన్లు

(మొదటి పేజీ తరువాయి)వెనుకబడి ఉన్నాయని అక్కడ పురోగతి, ప్రస్తుతం ఆన్లైన్లో ఓటిపి, మైగ్రేషన్, డెత్ అంశాలకు సంబంధించి ప్రభుత్వం ఆప్షన్లు ఇచ్చిందని, కావున ఆయా అంశాల్లో పెండింగ్ ఉన్నవాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింకేజ్ పురోగతిని సమీక్షించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, సబ్ కలెక్టర్ ను మేఘస్వరూప్, నైదియాదేవి, ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దురలవాట్లను దూరం చేసే అయ్యప్పదీక్ష

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ఆధ్యాత్మిక చింతనతో పాటు దురల వాటులకు దూరంగా ఉండడమే అయ్యప్ప దీక్ష అని లక్కిరెడ్డిపల్లె గురుస్వాములు రమణ, వెంకటేష్, చెల్లు గంగరాజు, గంగయ్య, వేణు, రమణ, కృష్ణయ్య, కొనంపేట రమణ, బుజ్జి, సాయిలు పేర్కొన్నారు.అనంతపురం గ్రామముకు చెందిన అయ్యప్ప మాలధారణ భక్తులు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి అంబులం పూజను గురు స్వాములు, అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు.అత్యంత భక్తి శ్రద్దలతో, వైభవోపేతంగా అంబులం పూజ ఏర్పాటు చేయడంతో అయ్యప్ప భక్తులతో గంగమ్మ దేవత ఆలయం మారుమోగింది. అయ్యప్ప భజనలు చేస్తూ అంబులం పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

అన్నదానం: నామాలగుట్ట పై గురువారం మద్దిరేవులకు చెందిన రంగారెడ్డి అయ్యప్ప మాలదరణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురుస్వాములు వెంకటేష్, గంగరాజులు అయ్యప్ప స్వామికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహింపచేశారు. దాతలు సాకారంతో ప్రతి సంవత్సరం నామాలగుట్టపై కార్తీకమాసం మొదలుకొని సంక్రాంతి వరకు అన్నదానం చేస్తుండడం అభినందనియమని దాతలు అన్నారు. దాతల సహకారంతోనే నూతన అయ్యపాలయ నిర్మాణం జరుగుతుందన్నారు.

శబరిమలకు తరలిన అయ్యప్ప మాలధారులు

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని అయ్యప్ప మాలధారులు గురువారం దాదాపు 40 మంది శబరిమలకు తరలి వెళ్లారు. నందలూరు రైల్వే కేంద్రంలోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం నందు మాల ధరించి దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మేడ వెంకట కుమార్, ఎల్లయ్య, మాకం వెంకట కుమార్, కసువు వెంకటరమణ, కాకిచంద్ర పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Shaik Peddapalyam Bavaajan s/o Khasim Saheb Shaik (old name in passport)Pass port No: R8541320, residing at D. No. 7-44, Pogachuri Street, Peddathippa Samudram Village & Mandalam, Annamayya Dist. Hereby declare that I have changed my name as P S bavajaan (New name in aadhar card) s/o khasim saheb

ఇంచార్జ్ మంత్రిని కలిసిన చమర్తి

విశాలాంధ్ర -సుండుపల్లె : రాజంపేటలో రహదారులు భవనాల శాఖామంత్రి, అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ బీసీ జనార్దన్ రెడ్డిని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చామర్తి జగన్మోహన్ రావు తో పాటు మండల అధ్యక్షులు కల్లేరెడ్డప్ప,మాలేపాటి శివరాం నాయుడులు మర్యాదపూర్వకంగా కలిసి మండల సమస్యలను వారి ద్రుష్టికి తీసు కెళ్లారు ముక్యంగా సుండుపల్లి గ్రామ పంచా యతీలోని సుండుపల్లి నందు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నందని మండలంలో త్రాగు నీటి అవసరం కొరకు 2018 లో ప్రారంభ మైన రోల మడుగు నీటి పథకం అసం పూర్తిగా ఆగిపోయింది మండలంలో త్రాగు నీటి అవసరాల కొరకు నీటి పథకం పున్నా ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని మరియు వ్యవసాయ అవసరాలకు సాగునీరు అందించడానికి ఝరికోన ప్రాజెక్టు నుండి మండలానికి కాలువలను మంజూరు చేయవలన్నారు.

తేదేపాది డైవర్షన్ పాలన :వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు ఎక్కడ అడుగుతా రోనన్న సందేహంలో ప్రజల యొక్క ఆలోచనను ప్రక్కదోవ పట్టించేందుకు తేదేపా విద్యుత్ కుంభకోణంల్లో జగన్‌పై అమెరికాలో కేసు అంటూ డైవర్షన్ పాలనకు చంద్రబాబు సాగిస్తున్నారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్ రెడ్డి విమర్శించారు. గురువారం వైఎంఆర్ కాలనీలోని పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తేదేపా ప్రభుత్వం అధికారం చేపట్టిన 6నెలల్లో ఎన్ని రకాలుగా ప్రజలకు డైవర్షన్ చేసే ప్రయత్నం చేస్తూ వైసీపీ అధినేత జగన్‌పై విమర్శలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. విద్యుత్ కొనుగోలులో రూ.1750కోట్లు జగన్‌మోహన్ రెడ్డి లంచం తీసుకున్నారని అమెరికాలో ఆదానిపై, జగన్‌మోహన్ రెడ్డిపై కేసులు అంటూ పచ్చ పత్రికలో పాటు పర్మిల మాట్లాడటం వింతగా ఉందన్నారు. ఆదాని విద్యుత్‌ను భారతదేశానికి ఇస్తే భారత ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు విద్యుత్ అవసరాన్ని బట్టి సరఫరా చేస్తుందని అన్నారు. జగన్ ప్రభుత్వం 2.49పైసలకు విద్యుత్‌ను కొనుగోలు చేసి ప్రజలకు అందించిందన్నారు. వైసీపీ నాయకుల సోషల్ మీడియాపై, వైసీపీ ఎమ్మెల్యేలపై తప్పుడు కేసులు బనాయించడం సరికాదన్నారు. తేదేపా ప్రభుత్వం ప్రజలకు స్వచ్ఛమైన పాలనను అందించకుండా జగన్‌పై వ్యక్తిగతంగా విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, కౌన్సిలర్లు వెంకట సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాగరాజు, నాగేంద్రా రెడ్డి, మన్నేసయ్య, లావణ్య, గరిశపాటి లక్ష్మిదేవి, గజ్జల కుమారి పాల్గొన్నారు.

మహిళా పథకంలో పోస్టల్ బ్యాంక్ అకౌంట్ అవసరం లేదు :రాయలసీమ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో పలువురు పోస్ట్ ఆఫీస్‌లో 200పెట్టి అకౌంట్ ఓపెన్ చేసుకుంటేనే సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు రూ.1500 పడతాయని ప్రచారం జరుగుతుందని, ఇది సరికాదని బ్యాంక్ అకౌంట్‌కి ఆధార్ లింక్ ఉంటే చాలని, ఇప్పటికే అకౌంట్ ఉన్నవారు మళ్లీ మళ్లీ అకౌంట్‌లు ఓపెన్ చేసుకునే అవసరం లేదని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విశయంలో ప్రచారం తీవ్రంగా జరుగుతూ ఉందని, మహిళలు ఈ విశయంలో ఆలోచన చేయాలని, అకౌంట్ ఉంటే చాలనీ ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఇలాంటి అసత్య ప్రచారాలను చేస్తున్న వారి విశయంలో పోలీస్ డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవాలని కోరారు.

కె.వి.కి కనీసం 10 బస్సులు ఏర్పాటు చేయాలి: ఏసిపి మైల జనార్ధన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగర శివారులోని రిమ్స్ సమీపంలో ఉన్న కేంద్రీయ విద్యాలయానికి విద్యార్థుల సౌకర్యార్థం కనీసం 10 బస్సులు ఏర్పాటు చేయాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్-4 విజయవాడ, కె.వి పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు మైల జనార్దన్ కోరారు. గురువారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో దాదాపు 800 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. బస్సులో వెళ్లి పరిశీలించగా 55 మంది కూర్చోవాల్సిన సీటింగ్లో 80 మందికి పైగా ప్రయాణిస్తు ఉన్నారని తెలిపారు. రాజ్యాంగపరంగా ఏర్పాటైన విద్యాహక్కు కాలరసినట్లేనని చెప్పారు. బ్యాగుల తోపటు వారు ప్రయాణించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థలో తమ పిల్లలు కూడా చదువుతూ ఉన్నారని తెలిపారు. కేంద్రీయ విద్యాలయానికి చైర్మెన్, కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ విద్యార్థి విభాగం నాయకులు రంపతాటి. నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి వేడుకలు ప్రొద్దుటూరులో ఘనం గా నిర్వహించారు. మహాత్మ జ్యోతి రావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని టీడీపీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద్ర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న కటగన్ గ్రామంలో జన్మించారన్నారు. పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూళనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి అణగారిన వర్గాల కులాలకు సమాన హక్కులు పొందడానికి సత్యశోధక్ సమాజ్(సొసైటీ ఆఫ్ స్పీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటుచేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసి ఈ సంఘంలో అన్ని కులాలు, మతాలు ప్రజలను సభ్యులుగా చేర్చారన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1948లో పూణేలో ప్రారంభించారన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో జ్యోతిరావు పూలే జంట ఉన్నారని అన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడ జ్యోతిరావు పూలే అని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ ట్రెజరర్ రామచంద్రరాజు, కత్తి విజయకుమార్, బిసి పుల్లయ్య, వి.వి రాజు, నల్లం రవిశంకర్ రాజు, విజయకుమార్, ఏసునాధ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక వర్గ సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ రెడ్డయ్య

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: శ్రామిక వర్గ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ రెడ్డయ్య అని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ సమీపంలో అడ్వకేట్ ముజఫర్ అధ్యక్షతన సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ టి .రెడ్డయ్య కమ్యూనిస్టు భావాజాలంతో ప్రభావితుడై శ్రామిక వర్గ ప్రజానీకం సంక్షేమం కోసం తన వంతు కృషి చేశారని కొని ఆడారు. కామ్రేడ్ రెడ్డయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందడం దిగ్భ్రాంతి, బాధ కలిగించిందని తెలిపారు. కామ్రేడ్ రెడ్డయ్య విద్యార్థి దశలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ వైపు ఆకర్షితుడై క్రియాశీలకంగా పని చేసి కడప జిల్లా అధ్యక్షుడిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారని ఆయన తెలిపారు. వికామ్రేడ్ రెడ్డయ్య మరణించడం చాలా బాధాకరమని వారి మరణం రాజంపేట ప్రాంతంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య ఉద్యమానికి శ్రామిక ప్రజలకు నష్ట మని తెలిపారు. కామ్రేడ్ రెడ్డయ్య చిత్రపటానికి పూల మాల వేసి జోహార్ రెడ్డయ్య జోహార్ రెడ్డయ్య అని అందరూ నినా దాలు చేశారు కామ్రేడ్ రెడ్డయ్య విద్యార్థులకు నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి వివిధ కోర్సుల్లో సీట్లు వచ్చేదానికి నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేదానికి ఎంతో కృషి చేశారని రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నల్లబోతుల ఈశ్వరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా జాయింట్ సెక్రటరీ మహేష్, రిటైర్డ్ ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి, సిపిఎం రాజంపేట కార్యదర్శి చిట్వేలి రవికుమార్, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు టి .లక్ష్మీనారాయణ అడ్వకేట్ పి. సురేష్ కుమార్, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు జె.వి.కృష్ణ యాదవ్, హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సమస్త అధ్యక్షులు వెంకటరమణ, సాధన కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ నల్లబోతుల సుబ్రహ్మణ్యం ,సిపిఐ రాజంపేట కార్యదర్శి దేవర, శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి ,ఫ్రెండ్స్ సంస్థ అధ్యక్షులు ముద్రపల్లి కుమార్ రాజు, కార్యదర్శి మాచవరం శ్రీహరి చాపల బాలాజీ, భీమినేని భాస్కర్, యోగా శిక్షణ పొందిన ఆయన శిష్యులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాయకులు ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతు పనులపై అధికారులతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్ష

విశాలాంధ్ర -రాజంపేట: సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా.. రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా రహదారుల మరమ్మతుల పనులు సాగుతున్నాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారం అన్నమయ్య జిల్లాకు విచ్చేసిన మంత్రి.. రోడ్ల మరమ్మతు పనులపై రాజంపేట ఆర్ బీ గెస్ట్ హౌస్ లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రోడ్ల మరమ్మతు పనులు జరుగుతున్న తీరుతెన్నులను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలన్నారు.

మంత్రికి గజమాలతో ఘనస్వాగతం :నారావారిపల్లెలో ముఖ్యమంత్రి సోదరుడు దశదినకర్మ కార్యక్రమానికి హాజరయిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అక్కడి నుంచి నేరుగా అన్నమయ్య జిల్లా రాజంపేటకు వచ్చారు. రాజంపేటకు విచ్చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు గజమాలతో ఘనస్వాగతం పలికారు.

269 పనులకు రూ.39 కోట్లుతో రోడ్ల మరమ్మత్తులు : మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : వైఎస్ ఆర్ కడప జిల్లాలో 269 రోడ్ల పనులకు 39 కోట్లతో మరమ్మత్తులు చేపట్టినట్లు రోడ్లుభవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు ఒంటిమిట్ట మండలం మలకాటపల్లి రహదారిలో చేపడుతున్న మరమత్తు పనులను రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గురువారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్రం లో గుంతల లేనిరాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో కూటమిప్రభుత్వం సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో పనులకు శ్రీకారం తీసినట్టు మంత్రి చెప్పారు రాష్ట్రవ్యాప్తంగా 861లతో రహదారుల మరమత్తు చేపడుతున్నట్లు వెల్లడించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రోడ్లు గుంతలతో అధ్వానంగా మారాయి అన్నారు కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించారన్నారు. ముఖ్యమంత్రిచంద్రబాబు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పాలన సాగిస్తున్నారన్నారు రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉండడంతో రాష్ట్రానికి రావలసిన పరిశ్రమలు కూడా వెనుతిరిగి పోయాయని ఆరోపించారు. రాష్ట్ర కల్లు గీతకార్మిక మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసింహా మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువుకు సోమశిల ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించకుండా వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్రాజు టిడిపి నాయకులు మేడ విజయ శేఖర్ రెడ్డి ఒంటిమిట్ట మండల నాయకులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు బాల మునయ్య రాసాల నరసింహనాయుడు శ్రీహరి దున్నుతల రఘురామిరెడ్డి సిద్దవటం టిడిపి నాయకులు మోహన్ రెడ్డిసిపిఐ నేతలు కట్ట యానాదయ్య ఆర్ అండ్ బి ఇ నాగేశ్వర్ రెడ్డి కడప ఈ ఈ ఆర్డిఓ వెంకటపతి డి ఈ షేక్షావలి ఏఈ గంగిరెడ్డి మాధవితాసిల్దార్ రవణమ్మ ఎంపీడీవో కె ఆర్ ఎం ప్రసాద్ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ శివప్రసాద్ పాల్గొన్నారు.

గుంతలు రహితంగా రహదారులు : మంత్రికి చమర్తి వినతి

విశాలాంధ్ర -రాజంపేట: సంక్రాంతి నాట కల్లా గుంతల రహిత రహదారుల లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా రహదారుల మరమ్మతుల పనులు కొనసాగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీ.సీ జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారం అన్నమయ్య జిల్లా, రాజంపేట కి మొట్ట మొదటిసారి విచ్చేసిన మంత్రి రోడ్ల మరమ్మత్తుల పనులపై రాజంపేట ఆర్ అండ్ బి అతిథి గృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెద్ద ఎత్తున చమర్తి అనుచరులు, టీడీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి తెదెపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంత్రి దృష్టికి రాజంపేట అభివృద్ధికి సంబంధించి పలు విషయాలను చర్చిస్తూ,పలు సమస్యలపై ఆయన విన్నవించారు.

ఘనంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - వేముల : వేముల మండలంలోని స్థానిక గొందిపల్లె గ్రామపం చాయతీలోని చిన్న గొందిపల్లె లో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పూజారులు గడియారం కిరణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు భాగంగా గణపతి పూజ, స్వస్తివాచనం, పంచగా వ్యపాసనం, మేళన, ఆచార్యది రుత్విక్ గరణం, వాన కుల స్థాపన, వన గ్రహ, వాస్తు మండల ఆరాధన, యంత్రానికి ఏకవార రుద్రాభిషేకం , నవగ్రహ మూలమంత్ర హెూమము తదుపరి పూజలను విగ్రహ గర్భన్యాసం యంత్ర ప్రతిష్ఠ అనంతరం విగ్రహ ప్రతిష్ఠ జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, తెదేపా పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి ,జెడ్పిటిసి కోగోటం వెంకట భయపు రెడ్డి ,ఎక్స్ పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ మరక శివ కృష్ణారెడ్డి ,గొందిపల్లె సర్పంచ్ నారాయణమ్మ , సింగల్ విండో ఈశ్వరయ్య ,పులివెందుల మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ ,ఎస్సై ప్రవీణ్ కుమార్ , ఈ ఓ పి ఆర్ డి పద్మావతి , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్ఠ రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం అలాగే కోలాటం, సాసవల చిన్నమ్మ కథ వంటి కార్యక్రమాలను నిర్వహించగా గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,చుట్టుపక్కల గ్రామ ప్రజలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆత్మబంధువు పూలే: ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర- మదనపల్లె : అణగారిన వర్గాల ఆత్మబంధువు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే షాజహాన్ బాష కితాబిచ్చారు. గురువారం పూలే 135వ వర్ధంతిని పురస్కరించుకొని మదనపల్లి పట్టణం, నీరుగట్టువారిపల్లి టమోటా మార్కెట్ యార్డ్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలోని అణగారిన వర్గాల విద్యాహక్కులు,సామాజిక సమానత్వం కల్పించేందుకు చేసిన కృషి అమోఘమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామిశెట్టి నీలకంఠ, బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి, రామిశెట్టి కృష్ణ, నవీన్ చౌదరి, బెల్లె రెడ్డి ప్రసాద్, బీదం గురునాథ్ యాదవ్, జెసిబి మధు, జెసిబి వేణు, చెంద్రాయుడు, జీవి నాయుడు, ప్రభాకర్, బెస్త రమణ, బాలమాలి శేఖర్, వేల్పుల వెంకటేష్పాల్గొన్నారు.

మిట్స్‌లో యెన్.సి.సి క్యాడెట్స్ పేరెంట్స్ మీట్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో యెన్.సి.సి క్యాడెట్స్ పేరెంట్స్ మీట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు 35 ఆంధ్ర బెట్టలియాన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ ఏం.యెన్ మోనిష్ పాల్గొన్నారు. కళాశాలలోని యెన్.సి.సి క్యాడెట్స్ కనపరచిన ఘనతను ఈ కార్యక్రమం లో కొనిఆడారు. ఇందు మూలంగా క్యాడెట్స్ తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద యూనీఫాం యువజన దళంగా ఎన్సీసీ ప్రసిద్ధి పొందింది అని, రేపటి పౌరుల్లో క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్సీసీ ఎంతో ప్రసిద్ధి చెందిందని ఆయన అన్నారు. కళాశాల లోని 29 మంది క్యాడెట్స్ 100 శాతం ఉతీర్ణతతో సీ సర్టిఫికెట్ లు పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అభినందనలు తెలిపారు. ఈకార్యకమంలో కళాశాల ఎన్సిసి లెఫ్టనెంట్ నవీన్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేజర్. లోగనాథన్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికంగా కేంద్రంగా గుగూటి కోన

50 అడుగుల ఎత్తుతో నెలకొల్పిన ఆదిశంకరుని విగ్రహం

విశాలాంధ్ర-బి.కొత్తకోట : మండలం లోని బీరింగి పంచాయితీ సమీపంలో గూటి కోనలో వెలసిన బండెన్న స్వామి ఆలయం రోజు రోజుకు అభివృద్ధి చెందు తూ ఆధ్యాత్మిక కేంద్రంగా విరుజల్లు తుంది. ఆలయ ధర్మకర్త పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి స్వామి ఆలయాన్ని అపురూపముగా అద్భుతంగా తీర్చి దిద్దుతూ దిన దిన అభివృద్ధి చెందడంతో భక్తులు ప్రజలు బండెన్న స్వామి ఆలయానికి పోటెత్తు తున్నారు. అక్కడ కోరినకోరికలు తీర్చే బండెన్న స్వామిగా ప్రసిద్ధి గాంచిందిఅని భక్తులు విశ్వాసం ఈ ప్రాంతంలో ఎక్కడా లేని విధం గా 51అడుగుల ఎత్తైన శివుని విగ్రహంతో పాటు నూతనంగా యాభై అడుగులు ఎత్తుతో ఆది శంకరుని విగ్రహాన్ని నెలకొల్పారు. అదేవిధంగా భక్తులు ప్రజలు ఆకట్టుకునేవిధంగా ఈ ప్రాంతంలో 221 దేవతా విగ్రహాలను ప్రతిష్టించడం విశేషం ఇక్కడ పేద ప్రజలు పెళ్లిళ్ల కోసం సత్రం నిర్మాణం కూడా నిర్మించారు ఈ ఆలయానికి కర్ణాటక ప్రజలతోపాటు అన్నమయ్య జిల్లా చిత్తూరు అనంతపూర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో ప్రతి శుక్రవారం సోమవారం రోజుల్లో భక్తులు విశేషంగా పాల్గొని పూజలు నిర్వహిస్తుంటారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి తో పాటు భోజన సదుపాయం కూడా ఆలయ ధర్మకర్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి వసతి కల్పించారు. గోషాలు కూడా నిర్మించి గోవులను పెంచుతున్నారు .ఈ ప్రాంతం కోన ప్రాంతంగా ఉండడంతో ఆలయం ఆధ్యాత్మికంగా ప్రశాంత వాతావరణంలో రోజు శివనామ స్మరణతో మార్మోగుతుంది. ఆలయాన్ని అంచలం చెలుగా అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చించడంతో ఆ ప్రాంత ప్రజలు భక్తులు ఆలయ పీఠాధిపతిని అభినందిస్తున్నారు.

రైతాంగ భూ సమస్యలు సత్వరం పరిష్కారం చేయాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లె: హంద్రీనీవా కాలవ స్థలంలో అక్రమంగా లేవోటేసి సొమ్ము చేసుకునే రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు ఎక్కడ బోర్డు పెట్టి చేతులు దులుపుకున్న రెవెన్యూ అధికారులు రైతాంగ భూ సమస్యలు సత్వరం పరిష్కారం చేయాలి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కురబలకోట మండల ముక్కల సమావేశం స్థానిక మదనపల్లిలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో జి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేయంయు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప పాల్గొని మాట్లాడుతూ కురబలకోట మండలం లో గత ప్రభుత్వంలో ప్రభుత్వ అసైన్మెంట్ డీకేటి భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. వాటిలో కొన్ని బిట్స్ కాలే సమీపంలో సర్వేనెంబర్ 220 గతంలో రైతులు వద్ద నుండి దాదాపు 6 ఎకరాలు పైచిలుకు భూమిని కొనుగోలు చేసి హంద్రీనీవా కాలువకు ఫోను ఒక ఎకరా 80 సెంట్లు పైన మిగులు ఉండగా వాటిని అక్రమంగా లేవోటేసి సొమ్ము చేసుకుని అమాయకులకు కొనుగోలు చేశారని వాటిని స్థానిక మీడియా వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ బయటపెట్టిందని తెలిపారు. అలాగే మదనపల్లిసమీపంలోని అమ్మ చెరువు మిట్ట వద్ద గత ప్రభుత్వంలో హైవే రోడ్డుకు ఆనుకొని పదుల సంఖ్యలో అక్రమంగా ఇండ్లు నిర్మించాలని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు ఇవ్వాలని అనేక పోరాటాలు చేశామని, అలాగే కొన్ని సెటిల్మెంట్ భూములు పక్కన ఉన్నటువంటి అసైన్డ్ ల్యాండ్స్ సెటిల్మెంట్ నెంబర్లు వేసుకొని రిజిస్ట్రేషన్ చేస్తున్నారని డీకేటి భూములను అవినీతి రెవెన్యూ అధికారులు అండదండలతో కోట్ల రూపాయల ఘటిస్తున్నారని వాటికి సంబంధించి కొన్ని సర్వేనెంబర్ సర్వే నెంబర్లను తార్ మార్ చేశారని అన్నారు. కురబలకోట అంగళ్లు పరిసర గ్రామాలలో ప్రభుత్వ భూములు వందల ఎకరాలు అన్యాక్రాంతమైన రెవెన్యూ అధికారులు కల్లుండి చూడలేని కబోజు లాగా వ్యవహరిస్తున్నారని రాజకీయ నాయకుల చెంచాగిర్లకు రియల్ ఎస్టేట్ వాళ్లకు పనులు జరుగుతున్నాయన్నారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు పై విచారణ చేసి వాటిని ప్రభుత్వం స్వాధీన పరుచుకొని పేదలకు ఇళ్ల స్థలాలకు సాగు భూములు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సాంబశివ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డీకే ఎం యు నాయకులు కిషోర్ ,భాగ్యలక్ష్మి , ఏఐటియుసి నాయకులు తిరుమల తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ కాలనీలో సీసీ రోడ్డు వేయించండి

విశాలాంధ్ర- మదనపల్లె : పట్టణం లోని భగత్ సింగ్ కాలనీలో సీసీ రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేస్తూ ఐటియుసి నాయకుడు కృష్ణమూర్తి, కాలనీవాసులతో కలిసి గురువారం ఎంపీడీవో తాజ్ మస్రూర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో, కాలనీల్లో సీసీ రోడ్లు, మురికినీటి కాలువ నిర్మాణాలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సిద్దయ్య, రమణారెడ్డి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్సిసితో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు-కమాండింగ్ ఆఫీసర్ ఎన్.వి. మోనిస్

విశాలాంధ్ర-మదనపల్లె: ఎన్.సి.సి. తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అని 35వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఎన్.వి. మోనిస్ అన్నారు. స్థానిక పి.వి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్. సి. సి. యూనిట్ ను ఆయన సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థి దశ నుండే దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత, సేవాభావం అలవరుచుకోవాలని అన్నారు. పాఠశాల హెచ్.ఎం. సావిత్రి మాట్లాడుతూ ఎన్.సి.సి. యూనిట్ స్థాపించటం వల్ల పాఠశాలలో క్రమశిక్షణ అలవడిందని అన్నారు. విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో ప్రాధాన్యత కూడ ఉంటుందని ఈ సందర్బంగా గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆఫీసర్ పి. లోగనాథన్, ఎన్.సి.సి. ఆఫీసర్స్ మహేష్ రాయ్, నంద రామ్, పాఠశాల కేర్ టేక్ ఆఫీసర్ రవీంద్ర రెడ్డి, ఎన్.సి.సి. విద్యార్థులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలను గాలికొదిలేసిన కూటమి సర్కార్

విశాలాంధ్ర-మదనపల్లె : ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసి వీరబాదుడు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని మదనపల్లె వైయస్సార్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ధరలు పెరిగి పేదలు గగ్గోలు పెడుతుంటే సీఎం చంద్రబాబు నాయుడు నిమ్మకు నీరెత్తినట్లు వున్నారని విమర్శలు గుప్పించారు. ఫీజు రియంబర్స్ మెంట్ ఎప్పుడని విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఈశ్వరయ్య, కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, అనంత మునిశేఖర్, నూరుల్లా, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి మహేష్, చరణ్, యూనిస్, సాధిక్, యాసిన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వరదకు మాజీ సైనిక సంఘం సభ్యుల వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణం లోని నెహ్రూ రోడ్డులోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని ప్రొద్దుటూరు డివిజన్ సైనిక సంఘం తరపున మాజీ సైనికులు కలిశారు. ఈ సంధర్భంగా సైనికుల ఆఫీసు కొరకు స్థలం, అమర్ జవాన్ నిర్మాణం కొరకు స్థలం, అమర్ జవాన్ నిర్మాణం కొరకు స్థలం, మాజీ సైనికుల మరియు వీర నారీమనులు అందిరికి ఇంటి స్థలం కొరకు ఒక వినతిపత్రాన్ని వారు అందజేశారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సానుకూలంగా స్పందించారు.

పీలేరు ఎమ్మెల్యే కుఅభినందన సత్కారం -సిపిఐ, కాంగ్రెస్

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ పీలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుబ్బా శ్రీకాంత్ బాబులు గురువారం ఉదయం కలికిరిలో ఆయన నివాసంలో కలిసి శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్, శ్రీకాంత్‌లు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్, కలికిరిలో వంద పడకల హాస్పిటల్ లేనందున ప్రజలు, ఇబ్బందులు పడుతున్నారన్నారు. కలికిరి, పీలేరు నియోజక వర్గంలోనే ఏర్పాటు చేయాలని స్పీకర్‌ను కోరినట్లు తెలిపారు.అడివిపల్లి ప్రాజెక్టు కు పెద్ద మొత్తంలో ఇన్ని ఎకరాలకు సాగునీరు అందడం చిన్న విషయం కాదన్నారు.

అజాతశత్రువుకు అంతిమ వీడ్కోలు

విశాలాంధ్ర - పీలేరు :పీలేరు నియోజకవర్గం , కలకడ మండలం, గుడిబండ తెట్టు గ్రామానికి చెందిన కిల్లా రెడ్డి శేఖర్ (33) అనే విశిష్ట వ్యక్తి ఇటీవల తన చివరి శ్వాస విడిచారు. మంచి విద్యావేత్తగా, సామాజిక కార్యకర్తగా, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా ఉన్న రెడ్డి శేఖర్ అనేక గిరిజన ఉద్య మాలకు నాయకత్వం వహించారు. కానీ వక్రించిన విధి కారణంగా కాలేయ వ్యాధి భారిన పడి, గత రెండు నెలలుగా తీవ్ర అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమయ్యారు.బుధవారం రాత్రి తుది శ్వాస వదిలారు. స్థానికంగా తెట్టు గ్రామంలో ఆయన అంత్యక్రియలు అశ్రు నయనాల మధ్య నిర్వహించబడ్డాయి.రెడ్డి శేఖర్ మృతి కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులను తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు సోదరులు, తల్లిదండ్రులు ఉన్నారు. అంతిమ యాత్రలో ఏ.పి.జి.వై.ఎస్.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు నాయకులు పులి శ్రీనివాసులు, డాక్టర్ జానం గంగిరెడ్డి, రాష్ట్ర గిరిజన సమాఖ్య వ్యవస్థాపకులు కోనేటి దివాకర్, జిల్లా ఎస్సీ /ఎస్టీ పర్యవేక్షణ మరియు సాధికారత కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బాస్ నాయకులు మోహన్ ముత్యాల తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మానవతా విలువలకు నిలువెత్తు దృష్టాంతమైన రెడ్డి శేఖర్ మృతి సామాజికవేత్తల ప్రపంచంలో ఎన్నటికీ పూడ్చలేని లోటుగా నిలిచిపోతుంది.

రామ్మూర్తి నాయుడు పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన నల్లారి

విశాలాంధ్ర- పీలేరు :చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలు కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అనతరం వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తో కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.చంద్రగిరి నియోజకవర్గ ఎంఎల్ఏ గా ప్రజలకు ఆయన చేసిన సేవలు, అభివృద్ధి వెలకట్టలేనివని ఆయన గుర్తు చేశారు.ఎంఎల్ఏ కిషోర్ కుమార్ రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్ప గారి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు పండ్లు, స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్థానిక ప్రకాష్ నగర్ కాలనీలో ఉన్న స్నేహాలయ నిరాశయుల గృహం నందు కడప నగరం హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ గీత ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఏజిఎం కిరణ్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వృద్ధులు మనకు నీడనిచ్చే వృక్షాలు అన్న భావనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. వృద్ధులకు వసతిని కల్పించి వారికి అండగా నిలబడిన స్నేహాలయ నిరాశ్రయుల వసతి గృహ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పిల్లలకు వారి యొక్క పెద్దల విలువలను వివరించడం జరిగినది. ప్రిన్సిపల్ గీత, ఏజిఎం కిరణ్ కుమార్లు విద్యార్థుల చేతుల మీదుగా పండ్లు, మిఠాయిలు ఆశ్రమం లోని వృద్ధులకు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్నేహాలయ నిరాశ్రయ గృహం యొక్క యాజమాన్యం, నారాయణ స్కూల్ టీచర్లు, పాల్గొన్నారు.

రిమ్స్ వైద్యుల సంఘం ఎన్నికలు

అధ్యక్షునిగా డాక్టర్ ఫరూక్

విశాలాంధ్ర-కడప : గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషి షన్ ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికలు రాష్ట్ర ప్రధాన కారుదర్శి డాక్టర్ బాబ్జీ శ్యామ్ కుమార్ పర్య వేక్షణ లో జరగాయి. అధ్యక్షులుగా డాక్టర్ ఫరూక్, ఈఎన్టీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యదర్శి ఎస్పి ఎం విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. సుబ్బ రాయుడు, కోశాధికారిగా జి.జె. సర్జారి అసిస్టెంట్ ప్రొఫెస ర్, డాక్టర్ శ్రీధర్ రెడ్డిలతో కూడిన కారుదర్శివర్గం ఏకగ్రీవం గా ఎన్నికైంది. ఈఎన్నికలకు సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ నూకరాజు ఎన్నికల అధికారిగా ఉన్నారు. ఈ సందర్భంగా నూతన కార్య వర్గ సభ్యులు అందరు కలశాల ప్రధానాచా ర్యులు డాక్టర్ సురేఖను మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రధానాచార్యులు కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్లు డాక్టర్ .వెంకట రాముడు డాక్టర్.నాగ శ్రీలత,డాక్టర్లు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలేనని బీసీ సంఘం నాయకుడు విజయ భాస్కర్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే 133వ వర్ధంతి సందర్భంగా గురువారం లక్కిరెడ్డిపల్లి పూలే చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, రామచంద్ర య్య, సుబ్బ రాయుడు, నాగిరెడ్డి, పురుషోత్తం, గంగరాజు, మణి కంఠ, రామాంజి, చరణ్ కుమార్, సతీష్ కుమార్ మొదలగు వారు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్ కొట్టివేత

విశాలాంధ్ర-పులివెందుల: కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కడప కోర్టు కొట్టివేసింది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టుల వ్యవహారంలో ఇప్పటికే అరెస్టయిన ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం మేరకు రాఘవరెడ్డిపై పోలీసులు కేసు నమోదు. గతంలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, మాజీ మంత్రి వైఎస్ వివేకా కుమార్తె సునీత, మాజీ సీఎం జగన్ తల్లి విజయమ్మపై .. వర్రాతో అసభ్యకరమైన పోస్టులు పెట్టించారని రాఘవరెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాఘవరెడ్డి గత 16 రోజులుగా పరారిలో ఉన్నట్లు తెలిసింది.

ప్రత్యేక హోదాపై బిజెపిది పలాయన వాదం: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక హొదాపై బీజేపీది పలాయన వాదమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి మండి పడ్డారు. గురువారం వేంపల్లి లో తులసి రెడ్డి మీడియా సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హొదా సంజీవిని అని,భిక్ష కాదు,హక్కు అని అన్నారు. ప్రత్యేక హొదా మౌఖిక హామీ మాత్రమే అని, రాత పూర్వక హామీ కాదని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హైకోర్టులో వాదించడం సిగ్గు చేటు, పలాయన వాదమని తులసి రెడ్డి విరుచుకు పడ్డారు. 2014 ఫిబ్రవరి 20 వ తేదీన ఆనాటి ప్రధాన మంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ రాజ్య సభలో ఆంధ్ర ప్రదేష్ లో 5 సంవత్సరాల పాటు ప్రత్యేక హొదా అమలు చేస్తామని ప్రకటన చేయగా సభ ఏకగ్రీవంగా ఆమోదిం చిందని గుర్తు చేశారు.2014 మార్చి 1 వ తేదీన కేంద్ర మంత్రి వర్గం రాతపూర్వకంగా తీర్మానం చేసి అమలు చేయమని ప్రణాళికా సంఘాన్ని ఆదేశించిం దన్నారు. మా కృషి వల్ల 5 ఏళ్ల అమలు హామీ వచ్చింది. బిజెపి అధికారం లోకి స్తే మరో 5 ఏళ్లు పొడిగిస్తామని ఎన్నికల మ్యాని ఫెస్టోలో రాత పూర్వకంగా పేర్కొందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కు 10 ఏళ్లపాటు ప్రత్యేక హొదా అమలు చేస్తామని తిరు పతి ఎన్నికల సభలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి సాక్షిగా నరేంద్ర మోడీ చెప్పారన్నారు. ఇప్పుడు రాతపూర్వక హామీ ఇవ్వలేదని సాకులు చెప్పడం సిగ్గు చేటున్నారు. రాష్ట్రం లో ప్రాంతీయ పార్టీలైన టిడిపి, జనసేన, వైకాపా పార్టీ లు నిమ్మకు నీరెత్తి నట్లు వుం డడం శోచనీయ మన్నారు. బిజె పి చేతిలో పై మూడు పార్టీలు కీలుబొమ్మలు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హొదా రావాలని, ప్రత్యేక హొదా రావాలంటే కాంగ్రెస్ అధికారం లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి: రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి నానాటికీ తీసికట్టు నాగం భట్లు అన్నట్లు తయారయిందని తులసిరెడ్డి ఎదేవాచేశారు. కడప జిల్లాలో బూడిద కోసం కూటమి నాయకుల మధ్య యుద్ధం ఇందుకు ప్రబల నిదర్శనమన్నారు. నెల్లూర్ జిల్లా, కొడవ లూరు మండలం రైల్వే గేటు వద్ద మంగళవారం రాత్రి హాసిని అనబడే హిజ్రా నాయకురాలిని కత్తులతో నరికి చంపారు. రాష్ట్రం లో ఆడవారికీ రక్షణ లేదు,మగవారికీ రక్షణ లేదు,హిజ్రాలకు రక్షణ లేదుని పేర్కొన్నారు. ఇప్పటికైనా శాంతి భద్రతల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు,అమర్ నాధ్ రెడ్డి, ఉత్తన్న,బాలం సుబ్బ రాయుడు,వేమా రాజా,వెంకటేష్, మహబూబ్ బాషా, ఆరుసేర్ల సుబ్బరాయుడు,రమణ, నాగ రాజు,రవి, మదార్,వినయ్ ,వేమయ్య,బద్రి పాల్గొన్నారు.

అన్నమయ్య, పింఛా ప్రాజెక్టు పునఃనిర్మాణానికి కార్యచరణ చేపట్టాలి

విశాలాంధ్ర -రాజంపేట: 2019లో కురిసిన భారీ వర్షాలకు అన్నమయ్య, పింఛా ప్రాజెక్ట్ తెగిపోవడంతో రైతాంగం సాగు, త్రాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగు తుందని రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం గురువారం నిమ్మల పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. నారావారిపల్లెలో జరిగిన స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు దిశదిన కర్మ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు,అదే కార్యక్రమంలో పాల్గొన్న నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ను కలిసి అన్నమయ్య ప్రాజెక్టు, పింఛ ప్రాజెక్ట్, గురించి వారితో చర్చించారు. భారీ వరదల్లో అప్పటి జగన్ సర్కార్ ఘోర నిర్లక్ష్యం కారణంగా కొట్టుకుపోయిన ప్రాజెక్టులను తిరిగి నిర్మిస్తామని గత ఎన్నికల్లో మన ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.దానిని నెరవేర్చి దిశగా చర్యలు చేపట్టాలని ఆయనను కోరారు.దీనికి సంబంధించిన ఉన్నతాధికారులు, స్థానికులు అందరితో చర్చించి తగువిధంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికీ దుర్భరంగా జీవిస్తున్న బాధితులకు పునరవాసం కల్పించాలని కోరారు.

ఆదర్శప్రాయుడు పూలే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మహాత్మా జ్యోతిబా పూలే అందరిక ఆదర్శ ప్రాయుడు అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆలన్ ఖాన్ పల్లె లక్ష్మిరెడ్డి అన్నారు. గురువారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపీట వేసి రాజకీయంగా ఆర్థికంగా ప్రాధాన్యతను కల్పిస్తుందన్నారు. ప్రస్తుత బడ్జెట్లో కూడా బీసీలకు మేలు కలిగే విధంగా బడ్జెట్ కేటాయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. సమాజంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పేద,అణగారిన,అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన సంఘసంస్కర్త 'మహాత్మ జ్యోతిరావు అన్నారు భావితరాలు ఆయన ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేత

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండలం చెన్న ముక్కపల్లి పంచాయతీ ములపాక రోడ్డు నందుగల పునీత లారెన్స్ అనాథ శరణాలయం మరియు వృద్ధాశ్రయమునకు కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం తరపున 40 వేల రూపాయలతో నెలసరి నిత్యవసర సరుకులను జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ రమణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఒత్తిడిలో విధులు నిర్వహిస్తున్నా సహాయక కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని విద్యుత్ సేవా సంఘం వారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం జనరల్ సెక్రెటరీ చలపతి, ఫయాజ్ బేగ్, మైదుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణి కృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసుల రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్లు భద్రయ్య, నాగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పూలేని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - బద్వేలు : మహాత్మ జ్యోతి రావు పూలే గారి 134 వ వర్ధంతిని పురస్కరించుకుని బద్వేల్‌లో ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించిన బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశంలో మహిళా అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ్ సంస్కర్త పూలే అని కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,రాష్ట్ర పార్టీ సగర విభాగం అధ్యక్షులు బంగారు శీనయ్య, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి,జిల్లా కార్యదర్శి యద్దా రెడ్డి, సీనియర్ నాయకులు పుత్త శ్రీరాములు,కేశవ రెడ్డి,కౌన్సిలర్స్ రమేష్ బాబు, అనిల్,వార్డు ఇన్చార్జిలు చేన్నకృష్ణ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పూలేకు ఘననివాళులు

విశాలాంధ్ర- సుండుపల్లె : మహనీయుడు సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు పల్లం నాగేంద్ర ఆధ్వర్యంలో రాజకీయ ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా బస్టాండు కూడలిలో విగ్రహానికి ప్రముఖ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, మాలేపాటి సురేష్ నాయుడు,చెన్నంశెట్టి వెంకట రమణ,రెడ్డి రాణి,రాజగోపాల్, ముని స్వామి,జయరాం,లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మహదేవ, వెంకటేష్, సూరి ఆచారి,రమణ,శంకర, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
కడపజిల్లా: కడప సిటీ, కమలాపురం, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, బి.కోడూరు, పులివెందుల రూరల్, లింగాల, జమ్మల మడుగు రూరల్, దువ్వూరు, సింహాద్రిపురం.
అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలు, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9985589444